www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
బుధవారం 3, సెప్టెంబర్ 2025 | పేజీలు 4



# మానుకోటలో నూతన మెడికల్ నర్సింగ్ కాలేజీ ప్రారంభోత్సవం

- ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

(ఫోకస్ న్యూస్ ప్రతినిధి /ఓరిగంటి సైదులు)-ఆగస్టు 02:

మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని మెడికల్, నర్సింగ్ కాలేజ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్, దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూ బాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ... మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో 186 కోట్ల వ్యయంతో ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కాలేజ్, 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్, బాలికలు, బాలుర, హాస్టల్ మిగతా 2లో..




# భవిష్యత్తులో జిల్లా ఆరోగ్య రంగ అభివృద్ధి..

## వైద్యరంగంలో కొత్త అధ్యాయం ప్రారంభం

- స్థానిక విద్యార్థులకు వైద్య విద్యలో అవకాశాలు
- ప్రారంభోత్సవం ద్వారా ప్రజలకు నూతన సేవలు అందుబాటులోకి
- మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండ సురేఖ

2



# అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి

## నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (చారకొండ వెంకటేష్/నేటి ఫోకస్ న్యూస్)- సెప్టెంబర్ 2:

ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరిత్వరగా నాణ్యతతో కలిగే విధంగా ప్రభుత్వం రూపొందించిన నమూనాతో నిర్మించుకునేలా ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణాన్ని సందర్శింపజేసి అవగాహన కల్పించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని లింగాల మండల కేంద్రంలో జరుగుతున్న ఇందిరమ్మ నమూనా ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇల్లు ఎన్ని చదరపు అడుగుల్లో నిర్మాణం జరుగుతోందో, ఒక ఇల్లు పూర్తి చేయడానికి సగటున ఎన్ని రోజులు పడుతుందో అనేవి మిగతా 2లో..



# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకునేలా అర్హులైన వారికి అవగాహన కల్పించాలి

- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

(మొదటి పేజీ తరువాయి)



కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నమూనా ఇల్లు మండలంలోని అన్ని లబ్ధిదారులు చూసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. తద్వారా లబ్ధిదారులు ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం ఇల్లు ఎలా ఉండాలో తెలుసుకొని నిర్మాణంలో నాణ్యతను నిర్ధారించుకోవచ్చని ఆయన అన్నారు. మండల వ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, పనుల నాణ్యతపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి లబ్ధిదారు సమయానికి తన ఇల్లు అందుకునేలా సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ పందు నాయక్, ఎంపీడీవో ఇతర అధికారులు, నూతనంగా మంజూరైన ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు, తదితరులు ఉన్నారు.













# మానుకోటలో నూతన మెడికల్ నర్సింగ్ కాలేజ్ ప్రారంభోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించి, మూడవ సంవత్సరం చదువుతున్న దమయంతి, స్వాతి, ప్రకాష్ పాండే, మైదేహి వర్మ, అనీషా, యతేశం, తదితర వైద్య విద్యార్థిని,విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆదివాసి ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక చేపట్టిందని అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా వైద్య కళాశాలలు (16) ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలు నిర్మించి ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించడం కోసం నిబద్ధతతో ముందుకు సాగుతుందని అన్నారు. రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలలో మౌలిక వసతుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. వైద్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నర్సింగ్ కాలేజీల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు ఉపాధి కల్పించడం కోసం ఇతర దేశాల భాషలపై నైపుణ్యత కల్పించడం కోసం వినూత్న కార్యక్రమం చేపడుతుందన్నారు. తద్వారా ఆర్థికంగా స్థిరపడతారని అన్నారు. ఎన్సిడి నీ నియంత్రించాలని అందుకు వైద్యశాఖ కృషి చేయాలన్నారు, అవయవాల మార్పిడి ద్వారా ఈస్టర్న్ తెలంగాణ హబ్ గా మారాలని సూచించారు. వైద్య రంగంలో నూతన టెక్నాలజీ వినియోగించి ముందుకు సాగాలన్నారు. జిల్లా కేంద్రంలో క్యాన్సర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్య, వైద్యంకు కోసం ప్రత్యేక కార్యచరణ ద్వారా క్షేత్రస్థాయిలో ఆసుపత్రులు విద్యాసంస్థలు అభివృద్ధికి పకడ్బందీ ప్రణాళికతో అభివృద్ధి, సంక్షేమంపై ముందుకు సాగుతుందని, జిల్లాకు (18) టన్నుల యూరియా రావడం జరుగుతుందని ప్రతి ఒక్క రైతుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం కేంద్రంతో చర్చలు జరిపి మరింత యూరియా కోటాను సాధించడం కోసం మంత్రివర్గం ఢిల్లీకి వెళ్లనుందని ఆయన చెప్పారు, వైద్య ఆరోగ్య శాఖ బలోపేతానికి పదోన్నతులు కల్పించి అవసరం ఉన్న మౌలిక వసతులను ఏర్పాటు చేయడం కోసం కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర అటవీ,దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యం బాగుగా ఉంటేనే ఏదైనా చేయగలమని అందుకోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని వైద్యశాఖ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో వైద్యుల పోస్టులను భర్తీ చేయాలని మంత్రిని కోరారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా గిరిజన ప్రాంతం కాబట్టి పూర్తిస్థాయిలో అధిక నిధులు కేటాయించి జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగానే వైద్య,నర్సింగ్ కళాశాలు నిర్మించి మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందని అన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గూడూరును ఆపరేట్ చేయాలని, నెల్లికుదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జేఎన్టీయూ, జూనియర్ కాలేజీలు, పాఠశాలలు, స్టేడియం, మహబూబాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముఖ్యమంత్రి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా అభివృద్ధికి వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ హౌసింగ్ సమాచార శాఖ, అటవీ దేవదాయ శాఖ మంత్రులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, డిఎంఈ డాక్టర్ కె.నరేంద్ర కుమార్, ఎన్ఎంసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ విమల తమస్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లకావత్ వెంకట్, ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో జిల్లా ఆరోగ్య రంగ అభివృద్ధి

**తొర్రూరు, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-సెప్టెంబర్ 02:**

జిల్లా ఆరోగ్య సేవల కోసం కొత్త కాలేజీలు అత్యంత అవసరమని, యువతకు నాణ్యమైన వైద్య విద్య అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్, దేవదాయ, అటవీశాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజ్ మరియు నర్సింగ్ కాలేజ్ ప్రారంభోత్సవం ఘనంగా చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యి కార్యక్రమానికి గౌరవం చేకూర్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథుల్లో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ తదితరులు ఉన్నారు. అలాగే అనేక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు స్థానికులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి





మాట్లాడుతూ, మహబూబాబాద్ జిల్లాలో మెడికల్, నర్సింగ్ కాలేజీల స్థాపన ద్వారా వైద్యరంగంలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని తెలిపారు. స్థానిక విద్యార్థులు ఇక్కడే వైద్య విద్యను అభ్యసించడానికి అవకాశాలు పొందుతారని, భవిష్యత్తులో జిల్లా ఆరోగ్య రంగం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.

# తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచింది కేసీఆర్

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 02



తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన కేసీఆర్ పై ఈగ వాలిన ఊరుకునే ప్రసక్తే లేదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.
కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ గోష్ తప్పుడు రిపోర్టును వ్యతిరేకిస్తూ మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని జాతీయ రహదారిపై పార్టీ శ్రేణులు వారి ఆందోళన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టను నినాదాలు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీ నాయకులతో కలిసి రాస్తారోకోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ ఘోష్ కమిటీ రిపోర్టును న్యాయస్థానమే తప్పుపట్టిందని, దీని ఆధారంగా కేసీఆర్‌పైన, హరీశ్ రావుపైన ఎటువంటి చర్యలు తీసుకోరాదని, ఈ రిపోర్టు సరిగా లేదని న్యాయస్థానమే చెప్పిందన్నారు. భవిష్యత్తులో కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా, సీబీఐకి నివేదించినా, ఎవరికి ఇచ్చినా కూడా, తెలంగాణ ప్రజలకోసం కాళేశ్వరం ప్రాజెక్టును ఒక యజ్ఞంలాగా కట్టిన కేసీఆర్ విజయంతో ముందుకు వస్తారని, కాంగ్రెస్ కుట్రలను ఛేధిస్తారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌తో చేతులు కలిపి, బనకచర్లకు నీటిని తరలించేందుకు కాళేశ్వరం మీద కుట్ర చేసి, మేడిగడ్డను సాకుగా చూపెట్టి, తెలంగాణను ఎడారి చేయడానికి కుట్ర చేస్తోందని ధ్వజమెత్తారు.

కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని అనుమతులూ ఉన్నాయని, వాటిని కేసీఆర్, హరీశ్ రావు ఘోష్ కమిటీ ముందు హాజరై చూపించి, తమ వాదనలు వినిపించారని గుర్తు చేశారు. ఘోష్ కమిటీ రిపోర్టు కాంగ్రెస్ పార్టీ ఆలోచనలకు అనుగుణంగా ఉందే తప్ప, అందులో న్యాయం లేదని, ఇదే విషయాన్ని హైకోర్టు కూడా చెప్పిందని వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా, వాటిని ఛేధించుకుని నిప్పులాగా వారిద్దరూ నిలబడతారని, తెలంగాణ ప్రజల్ని కాపాడుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం యూరియా కొరతపై రైతులతో మాట్లాడారు.
జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మలతో మాట్లాడి యూరియా సకాలంలో అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, నాయకులు పాకనాటి సునీల్ రెడ్డి, శ్రీరామ్ సుధీర్, బిందు శ్రీనివాస్, నల్లమాస ప్రమోద్, ప్రదీప్ రెడ్డి, కుర్ర శ్రీనివాస్, కాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలి

**- కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ**

**- సిబ్బంది విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు**

**- ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెంచేలా సేవలందించాలి**

**- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి చారకొండ వెంకటేష్ (నేటి ఫోకస్ న్యూస్) సెప్టెంబర్ 2:

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం లింగాల మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను అకస్మికంగా తనిఖీ చేశారు.
ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ,%గా%. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని కలెక్టర్ సూచించారు. కేంద్రంలోని వైద్య సదుపాయాలు, రోగులకు అందిస్తున్న సేవలపై వివరంగా ఆరా తీశారు. కమ్యూనిటీ సెంటర్లో విధులు నిర్వహించే సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా పని చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు సేవలందించాలని సూచించారు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తగిన సూచనలు చేశారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీసిన కలెక్టర్ అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు. ప్రతి రోజు ఎంత మంది పేషంట్లు వస్తున్నారు, స్థానికంగానే కాన్పులు చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అన్ని రకాల మందులు రోగులకు అందుబాటులో ఉండేలా వైద్యులు చూసుకోవాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో పని చేయాలని హితవు పలికారు. అనంతరం పలువురు రోగులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో పూర్తి నమ్మకం పెరగాలంటే ప్రతి ఉద్యోగి తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలన్నారు. ప్రజా వైద్య సేవల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకోవడానికీ సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ హెచ్చరించారు. భారీ వర్షాల నేపథ్యంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిత్యం వచ్చే గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రసవాలకు దగ్గర తేదీల్లో ఉండే గర్భిణీలను కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ముందుగానే నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



## నిమజ్జనానికి బయలుదేరుతున్న గణనాథులు

**- భక్తి శ్రద్ధలతో ఊరు రా విఘ్నేశ్వరునికి పూజలు**

**- పిర్వట్వానిపల్లిలో గ్రామంలో రూ.55,000 వేల వేలం పాట**

**- వినాయక నిమజ్జనానికి శ్రీశైలం, సోమశిల జూరాలకు భారీగా తరలి వెళ్తున్న వాహనాలు**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ సెప్టెంబర్ 2:

గత వారం రోజుల నుండి గణనాథులకు ఉమ్మడి జిల్లా ల వ్యాప్తంగా ప్రజలు భక్తి శ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి నిమజ్జనం సందర్భంగా ఉమ్మడి జిల్లాలో జూరాల, శ్రీశైలం, సోమశిల తో పాటు ప్రధాన చెరువులు, కాలువల దగ్గర వినాయకుని నిమజ్జనం చేస్తున్నారు. అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం పీర్వట్వాని పల్లి గ్రామం లోని ప్రతి ఏటా వినాయకుడి విగ్రహం ఎత్తు పెంచుతూ... ఆ గ్రామంలో లడ్డు వేలం పాట రూ. 55,000 వేలు గంధం చంద్రయ్య పాడడం జరిగింది. ఆయనతోపాటు లడ్డు రూ. 24,000 వేలు కందుర్తి కిరణ్ కుమార్ వేలం పాట పాడి దక్కించుకున్నారు. 2026 సంవత్సరంకు విగ్రహ దాతగా దొడ్ల తిరుపతయ్య ముందుకు వచ్చారని కమిటీ నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా అచ్చంపేట పట్టణంలోని గణనాథులు ఊరేగింపుగా వెళ్లడంతో ప్రధాన రోడ్లు ఒక్కసారిగా జన సందోహంతో కిక్కిరిసిపోయాయి. ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా పట్టణాలు, గ్రామాలలో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేస్తూ, నిమజ్జనం కార్యక్రమంలో మహిళలు కోలాటాల బృందాలు వేస్తూ పండుగను సంతరించుకునేలా ప్రతి ఒక్కరూ ఆనంద డోలికల్లో మునిగితేలుతున్నారు.

# యువత మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి




## డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సుధీర్ రెడ్డి

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 02

యువత మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సుధీర్ రెడ్డి అన్నారు.
క్రీడా మంత్రిత్వ శాఖ సహకారంతో మేరా యువభారత్ జిల్లా యూత్ కోఆర్డినేటర్ బానోతు వీరన్న నాయక్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై మంగళవారం మండలంలోని నాంచారి మడూరు శివారు మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల డిగ్రీ కళాశాలలో వర్క్ షాప్ నిర్వహించారు.
మేరా యువభారత్ జిల్లా యూత్ కోఆర్డినేటర్ బానోత్ వీరన్న నాయక్ అధ్యక్షతన నిర్వహించిన వర్క్ షాప్ లో జిఎం ఇండస్ట్రీస్ ఈడీసీ మహేష్ తో కలిసి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ మాట్లాడారు.
కేంద్ర ప్రభుత్వం అందించే ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా రూ.5 లక్షల వరకు ఉచితంగా చికిత్సలు చేసుకోవచ్చని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ కార్డు ఉంటే దేశంలోని ఏ ప్రాంతంలోనైనా వైద్య సేవలు పొందవచ్చని తెలిపారు.
యువత లక్ష్యసాధన దిశగా పయనించాలని, గంజాయి, మద్యం, ఇతర వ్యసనాలకు బానిస కావద్దన్నారు. యువత ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే లక్ష్యాన్ని సాధిస్తారని పేర్కొన్నారు. ఆడపిల్లలు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, విద్యపై దృష్టి సారించాలని కోరారు.
జిఎం ఇండస్ట్రీస్ ఈడీసీ మహేష్ మాట్లాడుతూ.... యువత కొత్త ఆలోచనలకు తెరతీయాలని, సొంతంగా స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేయాలని కోరారు. విశ్వకర్మ యోజన, ముద్ర, పీఎంఈజీపీ పథకాల ద్వారా లోన్లు అందిస్తూ యువతను ప్రోత్సహిస్తుందని తెలిపారు.
విద్యార్థులు, యువత విద్యతోపాటు సంక్షేమ పథకాలు బ్యాంకు రుణాల సంబంధిత అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.
డీఆర్ పీ పి. నిఖిల్ మాట్లాడుతూ... బ్యాంకులు వ్యక్తిగత యూనిట్లకు 35 శాతం రాయితీ గరిష్టంగా 10 లక్షల సబ్సిడీ అందిస్తున్నాయని తెలిపారు. గ్రూపు ప్రాజెక్టులకు గరిష్టంగా మూడు కోట వరకు బ్యాంకు రాయితీ పొందవచ్చన్నారు.
యువత ప్రారంభించే స్టార్టప్ కంపెనీల వస్తువుల ప్రాసెసింగ్, బ్రాండ్, మార్కెటింగ్ రుణ మద్దతు తదితర అంశాల్లో కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహాయ పడుతుందని తెలిపారు.
కార్యక్రమంలో జనశిక్షా సమితి డైరెక్టర్ మహమ్మద్ ఖాజా మసియోద్దీన్, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ సూరనేని, మేరా భారత్ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, వైద్యాధికారులు జ్వలితా నందనాదేవి, సీహెచ్ ఓ కుసుమ విద్యాసాగర్, డీపీఎంఓ వనాకర్ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది రాజ్ కుమార్, రమేష్, శ్రీధర్, అసోసియేషన్ ప్రతినిధులు బానోత్ గోపీనాయక్, బాలు నాయక్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి అంత చిన్న చూపా

**- సీనియర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోకల మనోహర్**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ సెప్టెంబర్ 2:



అన్నం పెట్టే రైతన్నకు సున్నం పెట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని, కనీసం రైతన్నలకు యూరియా ఇవ్వలేని చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం అవసరమా అని అచ్చంపేట బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోకల మనోహర్ అన్నారు. మంగళవారం అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రైతులకు యూరియా అందించే విషయంపై ధర్నా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని భారీ ఎత్తున ప్రధాన రోడ్డు మార్గం వెంట ర్యాలీ నిర్వహించి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పర్వతాలు, కొత్త రవీందర్రావు, కౌన్సిలర్లు రమేష్ రావు, అంతటి శివ, కుత్బుద్దీన్, పార్టీ నాయకులు రహమత్, వావిళ్ళ తిరుపతి యాదవ్, ఖలీల్ ఖాన్, కోర్ర వంశీ, శ్రీకాంత్, కిట్టు పటేల్, సోషల్ మీడియా ఇన్చార్జి పిల్లి బాలరాజు, పార్టీ కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ డైలీ వేజ్ వర్కర్లను

# పర్మినెంట్ చేయాలి



## సమస్యలపై పోరాటానికి ఏర్పాటైన జేఏసీ

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ సెప్టెంబర్ 02

గిరిజన సంక్షేమ శాఖల ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్స్ జెఏసి డిమాండ్ చేసింది .డైలీ వర్కర్ల సమస్యలపై పోరాటాలు చేసేందుకు గాను సిఐటియు కార్యాలయంలో సిఐటియు అనుబంధ తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ డైలీ వర్కర్స్ యూనియన్, తెలంగాణ గిరిజన స్కూల్స్ హాస్టల్స్ డైలీ వేజ్ వెల్ఫేర్ అసోసియేషన్ (స్వతంత్ర సంఘం) కలిసి జేఏసీగా ఏర్పాటు అయ్యాయి ఈ మేరకు హైదరాబాద్ సిఐటియు కార్యాలయంలో ఉమ్మడి సమావేశాన్ని నిర్వహించారు. కొంతమంది డైలీ వేజ్ వర్కర్లకు టైం స్కేల్ అమలు చేస్తున్నారని మరి కొంతమందికి జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వస్తున్న వేతనాలను తగ్గిస్తూ జీవో 64 అమలు చేస్తున్నారని ఈ ద్వంద విధానాల వల్ల డైలీ వేజ్ వర్కర్లు తీవ్రంగా నష్టపోతున్నారని జేఏసీ రాష్ట్ర కన్వీనర్లు బి మధు ,మాడే పాపారావు పేర్కొన్నారు. గత 30 సంవత్సరాలుగా లేని ఆంక్షలు ఇప్పుడు ఆర్థిక శాఖ పేరుతోటి ప్రభుత్వం తీసుకొచ్చి వేతనాలు తగ్గింపుకు అనేక రకాల కుట్రలు చేస్తుందని విమర్శించారు .వేతనాలు తగ్గిస్తే రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తామని జేఏసీ నేతలు స్పష్టం చేశారు. తక్షణమే పెండింగ్లో ఉన్న ఆరు నెలల వేతనాలను జిల్లా కలెక్టర్ గెజిట్ ఆధారంగా చెల్లించే విధంగా ట్రెజరీలకు మార్గదర్శకాలను విడుదల చేయాలని జేఏసీ డిమాండ్ చేసింది .గిరిజన కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్షతను విడనాడాలని నాయకులు సూచించారు. 12 నెలలకు పూర్తి వేతనాన్ని చెల్లించాలని నేతలు డిమాండ్ చేశారు. 30 సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ వర్కర్లను పర్మినెంట్ చేయకుండా వెట్టిచాకిరి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మరణించిన డైలీ వేజ్ వర్కర్ల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు డైలీ వేజ్ వర్కర్ పోస్టు ఇవ్వాలని 10 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని ఐదు లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అంత్యక్రియలు ఖర్చు 50000 అమలు చేయాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు .వారాంతపు సెలవులు, రెండు జతల యూనిఫామ్ బట్టలతోపాటు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు పరిష్కారం చేయకపోతే జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త పోరాటాలకు పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అన్ని జిల్లాల్లో జేఏసీలను ఏర్పాటు చేసి డైలీ వేజ్ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం పోరాటాన్ని ఉధృతం చేయాలని జేఏసీలో నిర్ణయం చేశారు. రాష్ట్ర జేఏసీకి కన్వీనర్లుగా మాడే పాపారావు (ఇండిపెండెంట్ యూనియన్) (బి మధు సిఐటియు) యూనియన్ ఎన్నికయ్యారు. ప్రతి జిల్లా నుంచి సంఘానికి ఒక్కరు చొప్పున రాష్ట్ర జేఏసీలో సభ్యులు ఉండేవిధంగా సదస్సులో నిర్ణయించారు .వేతనాల తగ్గింపును అడ్డుకోవాలని పర్మినెంట్ సాధించుకోవాలని ఉద్యోగ భద్రత సాధించుకునేందుకు పోరాటాలను తీవ్రతరం చేయాలి నిర్ణయం చేయడం జరిగింది .అనంతరం జేఏసీ ఆధ్వర్యంలో సమ్మెనోటీస్ డిమాండ్లపత్రాన్ని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయంలో అధికారులకు అందజేశారు .గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్స్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె. బ్రహ్మచారి అధ్యక్షత వహించగా రెండు సంఘాల నాయకులు బి. నాగేశ్వరరావు ,సురేందర్, హీరాలాల్,అనంత రాములు, మంగీలాల్, నరసింహ ,రవి కౌసల్య, రాములు ,శ్యామ్ రామ్, సంగ్య నాయక్ ,కౌసల్య భరత్ ,గోపాల్ ,తదితరులు పాల్గొన్నారు



# మొగిలి హరివిల్లులో సీఎం హెలిపాడ్ కు ఏర్పాట్లు పూర్తి

## -హెలిపాడ్ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే జిఎంఆర్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

మహబూబ్ నగర్ జిల్లా మూసాపేట మండలం వేముల దగ్గర నూతనంగా ఏర్పాటుచేసిన ఎస్జిడి ఫార్మ రెండవ యూనిట్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు హాజరుకానున్నారు. వేముల ఎస్జిడి ఫార్మా ప్రాజెక్టు సమీపంలో పెద్దమందడి మండలం మోజర్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రధాన కార్యదర్శి, సీఎం రేవంత్ రెడ్డికి సుపరిచితులైన మొగిలి సత్యారెడ్డికి చెందిన హరివిల్లు హోమ్స్ వారి నూతన వెంచర్ సువన హరివిల్లు హోమ్స్ ప్రాంగణంలో ముఖ్యమంత్రి హెలిపాడ్ కు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) హెలిపాడ్ పనులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సీఎం హెలిపాడ్ కోసం స్థలం కేటాయించిన డిసిసి కార్యదర్శి మొగిలి సత్యారెడ్డిని ఎమ్మెల్యే జిఎంఆర్ అభినందించారు.

# సివిల్ సర్వీసెస్ క్రీడల్లో పాల్గొనే వారి నుండి దరఖాస్తుల ఆహ్వానం

## -ఎస్జిఎఫ్ సెక్రెటరీ సుధీర్ కుమార్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



రాష్ట్రస్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడలలో పాల్గొనేందుకు ప్రభుత్వ ఉద్యోగుల నుండి దరఖాస్తుల ఆహ్వానం పలుకుతున్నట్లు ఎస్జిఎఫ్ సెక్రటరీ సుధీర్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ కోసం రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 9,10 తేదీలలో హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియం, సరూర్ నగర్ జింఖానా మైదానంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన ఉద్యోగులు ఈనెల 4న సాయంత్రం 5 గంటల లోపు జిల్లా ఐడిఓసి 201 బిల్డింగులో సంప్రదించి ఉద్యోగ గుర్తింపు కార్డుతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# కెసిఆర్ జోలికొస్తే తెలంగాణ అగ్నిగుండమే.

## -కాళేశ్వరంపై కాంగ్రెస్ విషప్రచారం.

## -రేవంత్ పాలమూరు బిడ్డ అయితే పాలమూరు రంగారెడ్డి పూర్తి చేయండి.

## -మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

తెలంగాణ రాష్ట్ర సాధకులు, బిఆర్ఎస్ అగ్రనేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జోలికి వస్తే తెలంగాణ అగ్నిగుండమేనని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ వేసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ శ్రేణులు మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమము చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉమ్మడి రాష్ట్రంలో గోదావరి,కృష్ణా నదులపై ప్రాజెక్టులు కట్టకుండా తెలంగాణకు కాంగ్రెస్,టిడిపి పార్టీలు తీరని ద్రోహం చేశాయని ఆరోపించారు.

తెలంగాణ సాధించిన కెసిఆర్ కృష్ణా నదిపై పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టును నిర్మించి 12లక్షల ఎకరాలకు సాగు నీరు అదేవిధంగా అలాగే గోదావరి నదిపై రికార్డ్ స్థాయిలో 3ఏండ్లలో కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి 70లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చి తెలంగాణను సస్యశామలం చేశారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు 94వేల 300కోట్లు ఖర్చు చేస్తే లక్ష కోట్లు దోచుకున్నారని కమిషన్ వేసి రేవంత్ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని విమర్శించారు.

కేంద్ర జలవనరుల ఇంజనీర్స్ కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శించి కెసిఆర్ అద్భుతం సృష్టించారని కితాబు ఇచ్చిన విషయాని రేవంత్ మరవొద్దని హితవు పలికారు.అన్ని శాఖల అనుమతులు తీసుకొని ప్రాజెక్ట్ పూర్తి చేసిన కెసిఆర్ సమర్ధతను తట్టుకోలేక ఆరోపణలు చేస్తున్నారని తన గురువు చంద్రబాబు మెప్పు కోసమే కాళేశ్వరంపై రేవంత్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేండ్లు అవుతున్నా 10శాతం మిగిలిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయకుండా తమ అసమర్ధతను కప్పిపుచ్చుకోవడం కోసం కెసిఆర్ పై కుట్ర కమిషన్ వేసి దుష్ప్రచారం చేయడం దారుణమని నిజంగా రేవంత్ పాలమూరు బిడ్డ అయితే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

రాహుల్ గాంధీ పొద్దున లేస్తే సిబిఐ, ఐటి,ఈడి మోడీ జేబు సంస్థలు అని ఒకవైపు గగ్గోలు పెడుతుంటే రేవంత్ రెడ్డి సిబిఐ విచారణ కోరడం అంటే మోడీ కోసమే రేవంత్ పనిచేస్తున్నారని అర్థం అవుతుందని అన్నారు.ఆహార ఉత్పత్తిలో ఈ ప్రాజెక్టులు కీలకంగా మారి పంజాబ్ ను మించి 3వేల కోట్ల టన్నుల ఆహార ఉత్పత్తులు సాధించడానికి కెసిఆర్ కృషి చేశారని కొనియాడారు.

ఘోష్ కమిషన్ ట్రాష్ అని అసెంబ్లీలో చర్చించకుండా సిబిఐ కి అప్పజెపడంతోనే కాంగ్రెస్ పార్టీ అభాసుపాలు అయిందని ఘాటుగా విమర్శించారు.ఎన్ని కమీషన్లు వేసినా కెసిఆర్ ని ఏమి చేయలేరని ధీమా వ్యక్తం చేశారు.

రాష్ట్రములో ఒకవైపు యూరియా కొరత,వరదలతో రైతులు, ప్రజలు బాధపడుతుంటే రేవంత్ పట్టించుకోకుండా కెసిఆర్ పై కక్ష్య సాధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కెసిఆర్ కి అండగా నిలిచి అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ అయిన రేవంత్ రెడ్డికి బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మాజీ మార్కెట్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, పరంజ్యోతి, గులాం ఖాదర్, కే. మాణిక్యం, జాత్రు నాయక్, నరసింహ, విజయ్, ఉస్మాన్, నాగన్న యాదవ్, ఉంగ్లం తిరుమల్, కంచ రవి, స్టార్ రహీం, గౌస్, బండారు కృష్ణ ,డేగ మహేశ్వరెడ్డి, మాధవ రెడ్డి,ధర్మ నాయక్ నీల స్వామి, హేమంత్ ముదిరాజ్, సూర్యవంశం గిరి, భాగ్యరాజ్, సునిల్ వాల్మీకి, జోహెబ్ హుషన్, ఇమ్రాన్, చిట్యాల రాము, సయ్యద్ జమీల్, అంకుర్ నరేందర్ రెడ్డి, నందిమల్ల రమేష్, పోతుపల్లి వెంకటేష్, సురేష్ కుమార్, ఏకే పాషా,బాలకృష్ణ, రమేష్ నాయక్, గోపాల్ నాయక్, మహిళా నాయకురాలు కవిత తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు

తొర్రూర్ ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 02



మంగళవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక ఏషియన్ రామకృష్ణ థియేటర్ లో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తొర్రూర్ డివిజన్లోని పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు పస్తం లక్ష్మణ్, మండల అధ్యక్షులు మాలిక్ ఉపాధ్యక్షులు మధు ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని తెలుగు సినిమా ఇండస్ట్రీలో నెంబర్ వన్ హీరోగా ఉంటూ ప్రజలకు మరింత సేవ చేయాలి అని రాజకీయ రంగంలో ఎదురు లేని శక్తిగా ఎదగాలని, అభిమానుల కోరికల మేరకు సినిమాలలో నటించాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోమెగాస్టార్ తొర్రూర్ డివిజన్ అధ్యక్షుడు గుగులోతు రమేష్,గట్ల సతీష్,జక్కుల శంకర్ రాయిశెట్టి రాజశేఖర్, మహేందర్, గాడిపెల్లి సంతోష్,జాటోత్ నరేష్ నగేష్, రజినీకాంత్, శోభన్, ప్రవీణ్, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.